Namasthe Telangana Dt 18/10/18.

# మెట్రో రైలమ్మ ఉయ్యాలో! జరజరా సాగేను ఉయ్యాలో !!

తెలంగాణలో జరుగుతున్న బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా.. మెట్రో రైలు ఎం.డి. ఎన్వీఎస్ రెడ్డి కూడా మెట్రో రైలునే ఓ బతుకమ్మగా భావించి కవిత రచించారు. ఆ కవిత పాఠకుల కోసం..



1
బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో
మెట్రోరైలమ్మ ఉయ్యాలో
పైనుంచి పోవుడే ఉయ్యాలో
దారిచిక్కులే లేవమ్మ ఉయ్యాలో

2
జరజరా సాగేను ఉయ్యాలో
జర్కులే లేవమ్మ ఉయ్యాలో
ఆలసేటి పనిలేదు ఉయ్యాలో
హాయిగా పయనమే ఉయ్యాలో

3
ఏసీలో పోవచ్చు ఉయ్యాలో
చమటలే లేవమ్మ ఉయ్యాలో
కాలుష్యం లేదింక ఉయ్యాలో
రోగాలే రావమ్మ ఉయ్యాలో

4
ముచ్చట్లు చెప్పుతూ ఉయ్యాలో
మస్తుగా పోవచ్చు ఉయ్యాలో
ఆడోళ్ల పయనమూ ఉయ్యాలో
అదిరేను ఇకపైన ఉయ్యాలో

5
చెట్లేసి నారమ్మో ఉయ్యాలో
పట్నమే వచ్చాయో ఉయ్యాలో
కాలి బాటలాతోటమ్మ ఉయ్యాలో
నగరం మారేనే ఉయ్యాలో

6
మనసున్న మారాజు ఉయ్యాలో
మాకోసమేసెనే ఉయ్యాలో
మెట్రో రైలమ్మ ఉయ్యాలో
మా మంచి సుఖమమ్మో ఉయ్యాలో